# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 14 ఆగస్టు 2022

## బంగారు దుకాణం యజమానిపై కత్తితో దాడి

బద్వేలు, ఆగస్టు 13 ప్రభాతవార్త :


గాయపడిన మహబూబ్ బాషాను రిమ్స్‌కు తరలిస్తున్న దృశ్యం.

పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో బంగారు దుకాణం యజమాని మహబూబ్ బాషా అనే వ్యక్తి పై పక్కనే ఉన్న చికెన్ దుకాణం నిర్వాహకుడు మస్తాన్ కత్తితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు మహబూబ్ బాషాను చికెన్ సెంటర్ యజమాని మస్తాన్ కోళ్ల హలాల్ చేయాలని పిలిచాడు. కానీ మహబూబ్ బాషా చెయ్యనని చెప్పాడు. ఆరోగ్యం సరిగా లేదని, నీరసంగా ఉందంటూ మస్తాన్‌కు చెప్పడం జరిగింది. దీంతో మస్తాన్, మహబూబ్ బాషా మధ్య మాటలు పెరిగాయి. ఎందుకు చెయ్యవు, ఊరికే చేస్తున్నావా, డబ్బులు ఇవ్వడం లేదా అని మస్తాన్, నా ఇష్టం నేను చెయ్యను అని మహబూబ్ బాషా అనుకోవడంతో పాటు కొద్ది సేపు మాటలు పెరిగి ఘర్షణకు తావు తీసింది. అంతలోనే మహబూబ్ బాషాపై మస్తాన్ కత్తితో దాడి చేయగా చెయ్యి అడ్డం పెట్టుకోవడంతో చెయ్యికి తీవ్ర గాయమైంది. వెంటనే కడపకు తరలించడం జరిగింది. మహబూబ్ బాషా పరిస్థితి తీవ్రంగా ఉందని సమాచారం.

## ఆకర్షణీయంగా జాతీయ జెండా ఇండియా మ్యాప్

రాయచోటి, ఆగస్టు 13ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో ఆజాదీకా మహోత్సవంలో జాతీయ జెండా భారతదేశ చిత్రపటం నమూనాలో పెద్ద సంఖ్యలో మహిళలు ఉప్పు కంకరతో రంగోలితో కూడిన జాతీయ జెండాను తీర్చిదిద్దడంతో త్రివర్ణ జెండా అందరిని ఆకర్షిస్తుంది. మహిళలు రంగోలి పోటీలో భారతదేశ చిత్రపటంలో జాతీయ జెండాను తయారుచేసి తమ ప్రతిభను చాటుకున్నారు. వెలుగు సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారతదేశ చిత్రపటం ఆకారంలో నిలబడి జాతీయ జెండాను చేత పట్టుకొని బోలో భారత్ మాతాకీ జై, మేరా భారత్ మహాన్, వందేమాతరం వంటి నినాదాలు చేస్తూ దేశం పట్ల తమకు ఉన్న జాతీయ బావంను చాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడి సత్యనారాయణ, భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్, పిఆర్టీయు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసరాజు, వెలుగు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట చరిత్రలో నిలిచేలా తిరంగా యాత్ర

### ఆజాదిక అమృత్ దినోత్సవాల్లో మువ్వెన్నెల జెండా
### మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ
### వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు
### రాజంపేటలో ముందే వచ్చిన స్వాతంత్ర్య దినోత్సవ పండుగ

రాజంపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

మాతుఝేసలాం... వందేమాతరం. దేశం మనదే... ఎగురుతున్న మువ్వెన్నెల జెండా మనదే అంటూ రాజంపేట పట్టణంలో శనివారం చరిత్రలో నిలిచిపోయేలా తిరంగా యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. పంద్రాఆగస్టు ముందే వచ్చింది. రాజంపేట పట్టణం మువ్వెన్నెల రంగులతో మురిసిపోయింది. 2 కిలోమీటర్ల దూరం 3 రంగుల జెండాలతో కళకళలాడింది. గుర్రాలపై స్వారీలు, రథాల పరుగులు, దేశభక్తుల వేషధారణతో విద్యార్థులు కిలోమీటరు దూరం త్రివర్ణ పతాకాన్ని భుజస్కందాలపై రెపరెపలాడిస్తూ విద్యార్థులు భారతమాతకే జై అంటూ నినాదాలతో రాజంపేట పట్టణంలో పండుగ వాతావరణం కనిపించింది. ఆజాదిక అమృత్ దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉప ముఖ్యమంత్రి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. వేలాది మంది విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో రైల్వేబ్రిడ్జిపై కదులుతుండగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట, రాయచోటి, తంబళ్లపల్లె ఎమ్మెల్యేలు మేడా మల్లికార్జునరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి, కడప మేయర్ కె.సురేష్‌బాబు, జాయింట్ కలెక్టర్ షమీమ్, రాజంపేట ఆర్‌డిఓ కోదండరామిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు ర్యాలీలో మువ్వెన్నెల జెండాలు చేతబట్టి విద్యార్థులతో కలిసి కదిలారు. సుమారు 3 కిలోమీటర్లు ర్యాలీ జరిగింది. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ ఎందరో మహాణీయుల ప్రాణ త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవడం మన ధర్మమన్నారు. నేడు


రాజంపేటలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా తదితరులు


రాజంపేటలో తిరంగా యాత్రలో రెపరెపలాడుతున్న భారీ త్రివర్ణ పతాకం

స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామంటే ఎందరో దేశభక్తుల పోరాటాల ఉద్యమాల, ప్రాణ త్యాగాల పలితమేనన్నారు. కలెక్టర్ పిఎస్ గిరీషా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజుల క్రితం రాయచోటిలో ఆజాదిక అమృత్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని, రాజంపేటలో నిర్వహించిన తిరంగా యాత్ర ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడంలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం కృషి మరువలేనిదన్నారు. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ తిరంగా యాత్ర రాజంపేట చరిత్రలో నిలిచిపోయేలా వేలాది మంది విద్యార్థులు, ప్రజలు మువ్వెన్నెల జెండాలు చేతబట్టుకొని దృశ్యం చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. తిరంగా యాత్ర నభూతో నభవిష్యత్ అన్నచందంగా జరిగిందన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించి తెల్లదొరల పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం దక్కేలా ఎందరో పోరాట యోధుల కృషి ఫలితంగానే నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కూడ ఇదేవిధంగా గడపాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతోనే కొత్త జిల్లాను ప్రారంభించారని, అదే స్ఫూర్తితో రాజంపేటలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. విగ్రహావిష్కరణ కోసం కృషి చేసి ఆజాదిక అమృత్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ దాత రేనాటి రాఘవేంద్రరావును అమర్‌నాథ్‌రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆజాదిక అమృత్ దినోత్సవ వేడుకలు (మిగతా IIవ పేజీలో)

## గండి అంజన్నకు భక్తులు నీరాజనం

### - భారీగా తరలివచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు
### - భక్తులకు ఇబ్బందులు లేకుండా డిఎస్పీ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు



చక్రాయపేట, ఆగస్టు 13ప్రభాతవార్త:

చక్రాయపేట మండలం శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మూడు శ్రావణ మాసం శనివారం సందర్భంగా భారీగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామి వారిని అలంకరించి నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు కేసరి, రాజాస్వాములు నిర్వహించారు. స్వామివారి సమీపంలో ప్రవహిస్తున్న పాపాగిన్న నదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో భక్తులు భారులు తీశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వీరన్నగట్టుపల్లి వద్ద అద్దాలమర్రి క్రాస్ వద్ద పోలీసులు వాహనాలను ఆపి వేశారు. భారీగా తరలివచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులతో ఆలయ సమీపంలోని మూడ వీధులు రద్దీగా కనిపించాయి. వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు, వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో ముకుందారెడ్డి వెల్లడించారు.

## సమరయోధులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత

### - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, ఆగస్టు 13ప్రభాతవార్త:



మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు సందర్భంగా సమరయోధుల గత స్మృతులు స్మరించుకోవడం అందరి బాధ్యత అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండిపల్లి భవన్‌లో ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల ను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా లక్షల మంది ప్రాణా త్యాగాల ఫలితంగా ఆంగ్లేయుల కబంధ హస్తాల చెర నుండి భారతదేశం స్వేచ్చను పొంది నేడు వసంతాలు పూర్తి చేసు కున్న శుభసందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలు జరుపుకోవడం భారతీయునిగా ప్రతి ఒక్కరికీ గర్వ కారణమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో లౌకి క రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భిన్నత్వంలో ఏకత్వం అనే నినా దాన్ని చాటుకుంటూ మనమంతా సోదరభావంతో మెలగాల ని కోరారు. అలాగే నేటికి 75 వసంతాలు పూర్తి చేసుకున్న వైకాపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా రాజ్యాంగ వ్యవస్థలపై దాడులను చూస్తుంటే అసలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు స్వేచ్చగా బ్రతికే హక్కు ఉందా అనే అనుమానం కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ సామాజిక న్యాయం చేసినప్పుడే ప్రజలకు స్వతం త్ర యొక్క అసలైన ఫలం దక్కినట్లని సూచించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చరమగీతం పాగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళ వరుస హత్యలతో ఉలిక్కిపడ్డ రాయచోటి

రాయచోటి, ఆగస్టు 13ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలో మహిళల వరుస హత్యలతో రాయచోటి పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు. మహిళలు హత్యలకు గురి కావడం ఆందోళన కలిగించే విషయమని నిపుణులు అంటున్నారు. హంతకులకు శిక్షలు పడుతున్నప్పటికీ ఎక్కడా కూడా జరుగుతున్న హత్యల సంఖ్య తగ్గడం లేదు. దీనికి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన మహిళా చట్టాలు సక్రమంగా వినియోగించుకోకపోవడంతో అవి కూడా అక్కరకు రాని చట్టాలు గానే మిగిలిపోతున్నాయి. మహిళా హత్యలకు ప్రధాన కారణాలుగా ఆర్థిక వ్యవహారాలు, అక్రమ సంబంధాలే కారణాలవుతున్నాయి. రాయచోటి పట్టణం రామాపురంలో గురువారం వసుందర అనే మహిళను ఆమె చిన్నత్త సుబ్బమ్మ హత్య చేసి తలను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లిన ఘటన పట్టణంలో సంచలనం రేపింది. వసుంధరకు ఇద్దరు కుమారె్తలు ఉన్నారు. భర్త పది సంవత్సరాల కింద ప్రమాదశాత్తు మరణించడం జరిగింది. ఈమె హత్యకు ఆస్తి తగాదాలు, అక్రమ సంబంధాలే కారణమని తెలుస్తుంది. గత నెల లో రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని సరస్వతి నగర్‌లో ఇద్దరు మహిళలు హత్యకు గురికావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. కారణాలు ఏవైనా మహిళల కోసం ప్రభుత్వం చేసిన చట్టాలు అక్కరకు రాని చట్టాలుగా మిగిలిపోతున్నాయి. మహిళలు ఆపదలో ఉన్న సమయంలో వినియోగించుకోవాలని పోలీసు వ్యవస్థ స్వయంగా ప్రసార మాధ్యమాల ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. మహిళా చట్టాలను మహిళలకు అండగా ఉండే దిశా చట్టాన్ని వినియోగించుకోవడంతో మహిళలు నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పవచ్చు. జూలై 12వ తేదీ రాయచోటి పట్టణం సరస్వతి నగర్‌లో ఉండే కొవ్వూరు సురేఖ అనే మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. అలాగే జూలై ఒకటో తేదీ సరస్వతి నగర్‌లో బుక్కే సాలమ్మ అనే మహిళను హత్య చేశారు. మే నెల 25వ తేదీ రాయచోటి పట్టణం రెడ్డీస్ కాలనీ లో చిన్నకోట్ల లక్ష్మీదేవి అనే మహిళ భర్త వెంకటరమణ చేతులు హత్యకుగురైంది. మే 21వ తేదీ మదనపల్లి సమీపంలోని సదుం జానపదలో ప్రేమ వ్యవహారంలో ప్రియురాలు రాదను ఆమె సోదరుడు వెంకటరమణలను రాధా ప్రియుడు రాము బండరాళ్లతో కొట్టి చంపాడు. మే 20వ తేదీన తన భార్య బేబీని కాపురానికి పంపలేదని గొడవ పడి అత్త యశోదాన మహిళను అల్లుడు మహేష్ దాడి చేసి చంపాడు. మార్చి 11వ తేదీ రాయచోటి పట్టణానికి చెందిన కళావతి మహిళను గురవయ్య అనే వ్యక్తి శిబియాలు అడవుల్లోకి తీసుకెళ్లి బంగారం డబ్బుల కోసం ఆమెపై పెట్రోల్ పోశాడు. సుండుపల్లి మండలం మడితాడు గ్రామంలో కృష్ణమ్మ అనే మహిళను కుటుంబ సభ్యులు హత్య చేసి పోలవరం దగ్గర పాతేసిన సంఘటనను ఇటీవల పోలీసులు వెలికి తీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు తెచ్చినప్పటికీ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**అనాథలవుతున్న పిల్లలు :**



మహిళల హత్యల వల్ల వారి పిల్లలు అనాథలవుతున్నారు. కొందరికి తండ్రి లేక తల్లి లేక అనాథలుగా మారుతున్నారు. వసుంధర హత్యకు గురైన ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె 9వ తరగతి, చిన్న కుమార్తె 6వ తరగతి చదువుతున్నారు. వీరి తండ్రి 10 సంవత్సరాల క్రిందట ప్రమాదంలో మరణించాడు. గురువారం తల్లి హత్యకు గురైంది. దీంతో ఈ ఇద్దరు పిల్లల ఆలనా పాలనా చూసేవారు లేక అనాథలవుతున్నారు. వీరిద్దరూ శనివారం కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజులను కలిసి తమ తల్లిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. లేకపోతే మా ఇద్దరిని కూడా చంపేయాలని కోరారు.

## పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, కార్పొరేషన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :



శనివారం నగరంలోని 23 రోజు మధ్యాహ్నం 50 వ డివిజన్ 1 వార్డు సచివాలయం పరిధిలో ని అలంకాన్ పల్లి దండు నుండి మేయర్ సురేష్ బాబుతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ఎంతో ఆనందంగా ఆయనకు తెలుపడం జరిగింది. ఉపముఖ్యమంత్రి 50 వ డివిజన్ 1 వార్డు లోని ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్ది దారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలపై ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ.... కరోనా కష్ట కాలంలోనూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని..అమ్మఒడి, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా,వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన,వైయస్సార్ విద్య దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ గడపగడపకు ఆయన పర్యటన సాగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు అహమ్మద్ బాష, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, 50 డివిజన్ కార్పొరేటర్ కె.అరుణప్రభ, 50 డివిజన్ ఇంచార్జి రాజశేకర్ రెడ్డి కార్పొరేటర్లు, వైయస్సార్ సిపి నాయకులు మాసీమ బాబు, అఫీజుల్లా,వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్స్, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల నుంచి వెలువడే హానికర వ్యర్థాలపై చర్యలు..

### - కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

కడప కార్పొరేషన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:



పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు హానికరంగా ఉంటే అటువంటి పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కడప నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పేర్కొన్నారు. శనివారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా సరోజినీనగర్, పుట్లంపల్లి ప్రాంతాలను కమిషనర్ తనిఖీ చేశారు. సరోజినీ నగర్‌లో డెంగ్ జ్వరం భారిన పడిన కుటుంబాన్ని పరామర్శించారు. పరిసరాలను పరిశీలించారు. వ్యాధితో బాధపడుతున్న బాలుని పరామర్శించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు ఇచ్చారు. పూర్తి బాధ్యతను ఆ ప్రాంత వార్డు హెల్త్ సెక్రటరీకి అప్పగించారు. ఈ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను పబ్లిక్ హెల్త్ విభాగం వారికి అప్పజెప్పారు. సరోజని నగర్‌లో ఉన్న పలు ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు నిల్వ లేకుండా డంపింగ్ యార్డుకు తరలించాలని పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో చేపట్టాల్సిన ఎన్‌క్రోజ్‌మెంట్ వివరాలను టౌన్ ప్లానింగ్ అధికారులకు అందజేయాల్సిందిగా వార్డు ప్లానింగ్ సెక్రటరీలు, వార్డు కమిటీ సెక్రటరీలకు పని అప్పజెప్పారు. పరిసరాలలో ఉన్న ఫ్యాక్టరీల ద్వారా వారు పడుతున్న ఇబ్బందులను స్థానిక నివాసులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, కడప తహసీల్దారు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, మున్సిపల్ హెల్త్ అధికారులు కలిసి ఉమ్మడి సమీక్ష సర్వే చేసి ఫ్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థాలు శ్యాంపిల్స్ వివరాలను, రిపోర్టు రూపంలో ఇవ్వాల్సిందిగా కమిషనర్ ఆదేశించారు. ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు హానికరంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దిగుబడి తగ్గినా...పెరగని టమోటా ధరలు

### ఆందోళనలో రైతులు

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :


మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

టమోటా సాగు దిగుబడి తగ్గినా ధరలు మాత్రం పెరగడంలేదు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్ళు మార్కెట్‌కు 1000నుంచి 1200మెట్రిక్ టన్నుల టమోటాలు వచ్చేవి. అలాంటిది గత ఆరు రోజులుగా 500 నుంచి 600మెట్రిక్ టన్నుల మాత్రమే మార్కెట్‌కు వస్తున్నాయి. టమోటా దిగుబడి తగ్గినా భయట ప్రాంతాల్లో డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. శనివారం టమోటా మార్కెట్‌యార్డులో పదికేజీల బాక్స్ రూ.7నుంచి 9ల వరకు ధరలు పలికాయి. 392మెట్రిక్ టన్నుల మాత్రమే వచ్చాయి. టమోటా సాగుతో అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు నియోజకవర్గాలకు చెందిన రైతులు భారీగా నష్టాలు చవిచూశారు. ఎకరాటమోటా సాగు చేయాలంటూ రూ.1నుంచి 1.30లక్షల వరకు ఖర్చు వస్తుంది. అలాంటిది ధరలు పతన దశకు చేరుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్రంలోనే మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు వ్యాపారా లేవాదేవీలకు పేరు పొందింది. ఈ మార్కెట్‌లో వ్యాపార లావాదేవీలతో వేలాదిమంది కూలీలు జీనోపాధి పొందుతున్నారు. ఇక్కడ నుంచి తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, ఒడిస్సా, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు టమోటాలు ఎగుమతి అవుతాయి. ప్రభుత్వమైనా స్పందించి టమోటాకు గిట్టుబాటు ధరకల్పించాలని రైతులు కోరుతున్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

### జిల్లా 3వ అధనపు న్యాయమూర్తి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ

రాజంపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఎంత కేసు అయినా రాజీ పడాలనుకొంటే సమస్యకు పరిష్కారం లభిస్తుందని జిల్లా అధనపు 3వ న్యాయమూర్తి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ అన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని ఆయన పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌అదాలత్ సమస్యల పరిష్కారానికి వరం లాంటిదన్నారు. కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్ కంటే మించిన వేదిక మరొకటి ఉండదన్నారు. ఈ సందర్భంగా పరస్పరం కక్ష్యదారులు రాజీ పడడం ద్వారా 413 కేసులు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి సంధ్యారాణి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు టి.లక్ష్మీనారాయణ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

### - జిల్లా వ్యాప్తంగా 9314 కేసులు పరిష్కారం..

కడప లీగల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:

న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం కడప జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 25 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. కడపలో 6, ప్రొద్దుటూరునందు 4, రాయచోటిలో 2, రాజంపేట 2, బద్వేలు 3, సిద్దవటం, నందలూరు, రైల్వేకోడూరు, కమలాపురం, మైదుకూరు, లక్కిరెడ్డిపల్లె, జమ్మలమడుగు, పులివెందులలో ఒక్కొక్క బెంచి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సి.ఎస్.మూర్తి, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి గీతా, సీనియర్ సివిల్ జడ్జీ కృష్ణన్ కుట్టి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ హేమలత, ఫస్ట్ ఏడీఎం నందిని, సకెండ్ ఏడీఎం షేక్ రియాజ్, ఎక్సైజ్ మెజిస్ట్రేట్ హేమ స్రవంతి, మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ప్రదీప్, 3 ఏడీఎం పెద్ద ఖాసీం, న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 9314 కేసులు పరిష్కరించబడి రూ.76,75,200 కక్షిదారులకు చెల్లించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు, లోక్ అదాలత్ మెంబర్స్ ప్రత్యక్ష, హైబ్రిడ్ విధానం ద్వారా కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జాతీ య లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో భాగంగానే మె డికల్ క్యాంప్ కూడా నిర్వహించారు. జాతీయ లోక్ అదాల త్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినం దుకు న్యాయవాదులకు ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నతండ్రే కాలయముడు...

### రూ.2లక్షలు కిరాయిచ్చి హత్య చేయించిన వైనం - మేనమామే హత్యకు సూత్రదారి
### -కుమారిడి హత్యకేసులో తండ్రి సహా ముగ్గురు అరెస్టు
### -వీడిన ఠాగూర్‌నాయక్ హత్యకేసు మిస్టరీ

మదనపల్లెక్రైం, ఆగస్టు 13 ప్రభాతవార్త :


హత్యకేసులో నింధితులను అరెస్టు చూపుతున్న సిఐ

బిడ్డ తప్పు చేస్తే సరిదిద్దాల్సిన తండ్రి కన్న బిడ్డనే పొట్టన పెట్టుకొన్నాడు. తన ప్రాణానికి హానీ తలపెడతామోనని ముందుగానే గ్రహించి రూ.2లక్షలు సుపారీ ఇచ్చి బిడ్డను హత్య చేయించాడో కిరాయి. ఇందులో హతుడి మేనమామ ప్రధాన సూత్రదారి కాగా కుమారిడి హత్యకేసులో తండ్రితో సహా ముగ్గురి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. శనివారం స్థానిక రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. సిఐ కథనం మేరకు తంబళ్ళపల్లె మండలం గోపిదిన్నె పంచాయితీ కుతికిబండ తాండాకు చెందిన మూడే రెడ్డప్పనాయక్, శైలజ దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. వీరిలో పెద్ద కుమారుడు ఎం.ఠాగూర్‌నాయక్(21) తమిళనాడు రాష్ట్రంలో చెన్నైలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో ఠాగూర్ ఓ యువతి ప్రేమలోపడి సక్రమంగా కళాశాలకు వెళ్ళేవాడు కాదని దీంతోపాటు మద్యం, గంజాయికి అలవాటుపడి చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. పైగా పరీక్షలు కూడా రాయకుండా చెన్నై నుంచి మదనపల్లెకు వచ్చేసి స్నేహితులు కలిసి జులాయిగా తిరుగుతున్నాడు. జల్సాలకు డబ్బులు కావాలని తండ్రిని అడిగేవారు. ఆయన ఇవ్వకపోవడంతో గొడవపడేవాడు. ఇలా పలుమార్లు తండ్రీ, కొడుకులు డబ్బుల విషయంలో గొడవ పడ్డారు. ఇందులో భాగంగా ఠాగూర్ ఆవేశంతో తండ్రి రెడ్డెప్పనాయక్, సోదరుడు రెడ్డి శేఖర్‌నాయక్‌లను చంపేస్తే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందని తప్పనిసరిగా ఈ పనిచేసి తీరుతానంటూ తండ్రితో చాలెంజ్ చేశాడు. అనంతరం రెడ్డప్పనాయక్ రెండు నెలల క్రితం తన భార్య శైలజ, సోదరుడైన పెద్దమండ్యం మండలం నత్తిఒబన్నగారనిపల్లెకు చెందిన బక్కే శేఖర్‌నాయక్‌తో కలసి కుమారిడి హత్యకు పథకం పన్నాడు. (మిగతా IIవ పేజీలో)

## కలికిరిలో ఆజాదీక అమృత్ మహోత్సవ ర్యాలీ

కలికిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :



కలికిరిలో శనివారం పంచాయితీ అధికారులు, వెలుగు, విద్యాశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆజాదీక అమృత్ మహోత్సవ ర్యాలీ హోరెత్తింది. కలికిరి పంచాయితీ కార్యాలయం నుండి స్థానిక సర్పంచ్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ ఈఓ బ్రహ్మానందరెడ్డి, మండల ఏపిఎం దేవేసేన, పార్థసారిధి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని స్థానిక సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ పతాకం జెండాను చేతపట్టుకొని ప్రజల్లో దేశభక్తి, జాతీయభావం పెంచేలా భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. కలికిరిక్రాస్ నాలుగురోడ్ల కూడలికి ర్యాలీ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ర్యాలీలో భారీ స్థాయిలో విద్యార్తిని, విద్యార్థులు, అధికార బృందం, ప్రజాప్రతినిధులు పాల్గొనడంతో ర్యాలీ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు చంద్రకళ, ఆంజినేయులు, ప్రభాకర్, ఏకాంభరం, బాబాసాహెబ్, వెలుగు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## పాత హరిజనవాడలో పర్యటించిన వైద్యబృందం

కలికిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :



మండలంలోని మర్రికుంట పల్లె పంచాయతీ పాత హరిజనవాడలో శనివారం వైద్యబృందం పర్యటించింది. ఇటీవల విషజ్వరంతో చిన్నారి మృతి అన్న వార్త ప్రచురితం కావడం జరిగింది. దీంతో స్పందించిన వైద్యాధికారి చిన్నరెడ్డప్ప, పిహెచ్‌ఓ ఇందిరాదేవి, సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్‌ఎం నిర్మలమ్మ, ఆశాకార్యకర్త మంజులలు పర్యటించారు. మృతి చెందిన తలిదండ్రులను వైద్యాధికారి విచారించారు. బాలుని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. వైద్యసమస్యలు ఏమి వచ్చినా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆర్‌ఎంపి వైద్యులను సంప్రదించరాదని వారు సూచించారు. అనంతరం గ్రామంలో జ్వరాల బారినపడిన వారికి చికిత్సలు నిర్వహించి వైద్యాధికారి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మారెడ్డిల ఆధ్వర్యలో దళిలవాడలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. డ్రైనేజి కాలువలు, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం జరిగింది.

## కార్యకర్తలను ఆదుకొంటా : టిడిపి నేత కొండ్రెడ్డి

కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :



తంబళ్లపల్లె నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన ముందుండి ఆదుకొంటానని నియోజకవర్గ టిడిపి నేత మల్‌రెడ్డి కొండ్రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం ఆయన కురబలకోట మండలంలో పర్యటించారు. దాదంవారిపల్లెలో అనారోగ్యంతో బాదపడుతున్న మాజీ ఎంపిటిసి సిద్దారెడ్డిని కలసి పరామర్శించారు. చింతమాకుపల్లెలోని మాజీ ఎంపిటిసి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి తిమ్మరాయుడుని, కార్యకర్తలను కలసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కార్యకర్తలను కోరారు. అనంతరం సర్కారుతోపు, ముదివేడు, అంగళ్ళులో మైనార్టీ నాయుకులను కలసి తమ పార్టీ మైనార్టీలకు అండగా ఉంటుందని తెలిపారు. తెట్టు, మండ్యెంవారిపల్లె, ముదివేడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఆదినారాయణ, రాళ్లపల్లె చంద్ర, పిచ్చలవాండ్లపల్లె మాధవరెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు కలరు.

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలి

కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త

హార్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని టిడిపి శ్రేణులకు రాజంపేట పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ కోరారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో తన నివాసం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రతి ఒక్కరూ జెండాను ఎగురవేసి జాతి సమాఖ్యత, భక్తిభావాన్ని పెంపుందించుకోవాలని కోరారు.

## విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవరుచుకోవాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 13, ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు ఎం.వి.కృష్ణారెడ్డి సూచించారు. ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం కడప నగరంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవంను పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల సంబరాలను ప్రతి ఒక్క పాఠశాలలో అందరూ నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జాతీయ దినోత్సవం యొక్క గొప్పదనాన్ని జాతీయ పతాకం యొక్క గొప్పదనాన్ని, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షర్మిల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం

మదనపల్లెక్రైం, ఆగస్టు 13 ప్రభాతవార్త :



ఆజాదీకా అమృత్ మహోత్సవంలో బాగంగా ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థినిలకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కళాశాలలో వకృ త్వం, వ్యాసరచన, దేశభక్తి గేయాలు, దేశం కోసం ప్రాణాలు అర్పించి వెలుగులోకిరాని వారి వీరగాథలు, కథల పోటీలు, డ్రాయింగ్ మొదలకు పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కన పరచిన వారికి వాసవీక్లబ్ మదనపల్లె వారు విద్యార్తినులకు జ్ఞాపికలు బహు కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.క్రిష్ణవేణి, వాసవీక్లబ్ కోశాధికారి వివి.క్రిషాణరావు, సెక్రటరీ శ్రీనాథ్, సభ్యులు ఏవి.శివప్రసాద్, ఎస్‌పి ఆనంద్, అద్యాపకులు మోహన్‌బాబు, విష్ణుప్రియ, భవానీ, మోహన్‌వల్లీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన మొరుకొండ

రామసముద్రం, ఆగస్టు 13 ప్రభాతవార్త :



శ్రావణమాసం మూడవ శనివారం మొరుకొండలో భక్తులు పోటెత్తారు. దిన్నిపల్లె సమీపంలో వెలసిన గెవితిమ్మరాయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈశనివారం భక్తులు ఉపవాసదీక్షతో స్వామివారికి తలనీలాలు సమర్పించారు. మొక్కులు ఉన్నవారు మొక్కులుతీర్చుకొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా కర్నాటక రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు వచ్చి స్వామిని దర్శనం చేసుకొన్నారు. భక్తులకు ఆలయ అర్చకులు కులశేఖరబట్టర్ స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీంద్రబాబు గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## జాతీయ లోకాదలత్‌లో 170 కేసులు పరిష్కారం

వాల్మీకిపురం,ఆగష్టు 13 :ప్రభాతవార్త



శనివారం జరిగిన జాతీయ లోకాదలత్‌లో 170 కేసులు పరిష్కరించినట్లు వాల్మీకిపురం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్‌వి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణంలో నిర్వహించారు. క్రిమినల్ కేసులకు సంభందించి 26 కేసులు పరిష్కారం కాగా, 15 కోట్ల రూపాయలు,బరణం కేసులు 3కు 1,35,000 రూపాయలు,గృహహింస సంబందించి 1కేసు, సివిల్ కేసు 1 పరిష్కారం కాగా, 16,35,000 రూపాయల అపరాద రుసుం వసూలు అయినట్లు పేర్కొన్నారు. పబ్లిక్ న్యూసెన్స్ కేసులు 87,పేకాట కేసులు 15,గుట్కా 2,డ్రంక్ అండ్ డ్రైవ్ 4 కేసులు మొత్తం 108 కేసులు పరిష్కరించడం జరిగింది.ఫైన్ మరియు సీజ్ ద్వారా 17,20,630 రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు రెవిన్యూ, బాంకు అధికారులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించింది

### పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించిందని పిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని బెంగుళూరు బస్టాండు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ఆజాదీకా గౌరవ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న విలువైన ఆస్థులన్నీ అంబానీ, అదానీకి కట్టబెట్టారన్నారు. పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజానీకాన్ని నడ్డి విరుస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తోందన్నారు. ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టించి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్రం బాటలోనే వైసిపి ప్రభుత్వం నడుస్తోందన్నారు. రాష్ట్రంలో కూడా అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను తెలియజేసి ప్రజలను చైతన్య వంతులను చేయడం జరుగుతోందన్నారు. మదనపల్లె నుంచి ముదివేడు వరకు సాగిన పాదయాత్రకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, రెడ్డిభాషా, షంషీర్, ఇంతియాజ్, జబీవుల్లా, మల్లికార్జుననాయుడు, రఘుపతినాయుడు, రమేష్, రెడ్డిబూ, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :



రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రజలందరూ కదలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. రాజ్యాంగ రక్షణపై శనివారం పట్టణంలో ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో లౌకికవాదం, సామాజిక వ్యవస్థ, పౌరహక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. రాజ్యాంగ విలువలను మోడీ ప్రభుత్వం హరించి వేసిందన్నారు. స్వతంత్ర్య పోరాటంలో ఏనాడు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పాల్గొనలేదన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోదులు ప్రాణాలు అర్పించి స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. ఆటో ప్రదర్శన ర్యాలీ పట్టణంలోని పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని కాపాడుకొందాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకొందాంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, హరేంద్రనాథ్‌శర్మ, నాగరాజు, వెంకటేష్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిచే జాతీయ పతాకాలు పంపిణీ

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ బాలు ఆధ్వర్యంలో జాతీయ పతాకాలు పంపిణీ చేశారు. అన్నమయ్య జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ముఖ్య అతిధిగా పాల్గొని ఈశ్వరమ్మ కాలనీలో జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటికి ముహ్వెన్నల జెండా పంచిపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, మావిళ్ళ మధు, కోసూరిభవాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభారతి స్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీ

మదనపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త :



ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు జాతీయ జెండాలను పట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్వాతంత్ర్య పోరాట అమరవీరుల ఫోటోలతో ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కరస్పాండెంట్ సేతు, సీడ్స్ మల్లికార్జుననాయుడు, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, శ్రీచందులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య పోరాట అమరవీరులను స్మరించుకోవాలన్నారు. ఉద్యమాలు పురిటిగడ్డగా పేరుపొందిన మదనపల్లెను మరువరాదన్నారు. స్కూల్ నుంచి పట్టణంలోని పురవీదుల గుండా విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి.

## బిజెపి, వైసిపి దొందూదొందే

### పిసిసి ఉపాధ్యక్షులు షాజహాన్‌బాషా

కురబలకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త

ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందేనని పిసిసి ఉపాధ్యక్షులు షాజహాన్‌బాషా అన్నారు. శనివారం ఆయన ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ మదనపల్లె నుంచి ముదివేడు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రయోజనాలను మోడీప్రభుత్వం బడా కంపెనీలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అధిక ధరలను పెంచి ప్రజల నడ్డివీరుస్తొందన్నారు. దేశానికి దిశానిర్ధేశం చేయగల సత్తా పార్టీ కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మహబ్, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు ఎస్ఇబి అధికారిగా మోహన్

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త



రైల్వేకోడూరు ఎస్ఇబి అధికారిగా మోహన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈయన విజయవాడలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై రైల్వేకోడూరు ఎస్ఇబి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

నందలూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త



వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన నందలూరు మండలంలోని అరవపల్లె గ్రామంలో ఉన్న శ్రీకోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డిలు పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందువులకు ప్రతి గ్రామంలో ఒక రామాలయం ఉంటుందని, రామున్ని ఆరాధ్య దైవంగా పూజిస్తారని మా చేతులమీదుగా గుడి పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఈ ఆలయం నిర్మాణానికి సిజిఎఫ్ గ్రాంటు కింద ప్రభుత్వం 30 లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. రామాలయ నిర్మాణ కోసం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఆలయ పూజారి శివవర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా చేసిన 11 శిలలను భూమిపూజలో అమర్చి ఆలయ పనులకు నాంది పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు గడికోట ఉషాసుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు తుమ్మల భావనశ్రీధర్, భూమన శివశంకర్‌రెడ్డి, ఆలయ కమిటి గంపా సుధాకర్, నడివీది సుధాకర్, డిష్ ప్రసాద్, మహేష్, డాక్టర్ అరిగె రాంప్రసాద్ దంపతులు, జివి నరసయ్య దంపతులు, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదిక్ అమృత్ మహోత్సవం

రైల్వేకోడూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త




రైల్వేకోడూరు పట్టణంలోని డాల్ఫిన్‌డేల్ పాఠశాల నందు పాఠశాల అధినేత వైసిపి నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి, ఆయన శ్రీమతి పంజం సృజని ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఒదర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో సా వ్రతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంలో భావి భారత పౌరులను ఈ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం ఎంతో శుభదినమని వారు అన్నారు. అదేవిధంగా భారతదేశ యావత్తు 75వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను అత్యంత ఉన్నత భావంగా ఏర్పాటు చేసిందని ప్రతిఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనాలని స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో అందరిని స్మరించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా భారతదేశ చరిత్రలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం ఒక మరపురాని సంఘటనని పంజం సృజిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఆజాదిక అమృత్ ర్యాలీ

నందలూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త




నందలూరు మండలంలోని ఆడపూరు పంచాయతిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల అండ్ కళాశాల ఫర్ గర్ల్స్ నందు ప్రిన్సిపల్ మాధవిలత పర్యవేక్షణలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్ మహోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది. స్కూల్ ఆవరణంలో విద్యార్థులతో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ నాగమణి, ఉపాధ్యాయులు మురళీధర్, అనితసలోమి, రామచంద్ర, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## లేబాకలో బాదుడే బాదుడు కార్యక్రమం

నందలూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని లేబాక గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు జంగంశెట్టి వెంకట సుబ్బయ్య గ్రామస్థుల నేతృత్వంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్ రాయుడు హాజరయ్యారు. ఆమె రాక సందర్భంగా గ్రామస్థులు బ్రహ్మరథంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ రాష్ట్రంలో వైకాపా పాలనలో పెరిగిన నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, వివిధ రకాల ధరల గురించి వివరిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదిక్ అమృత్ మహోత్సవ్

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి ఉన్నత పాఠశాలలో అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు దేశభక్తికి చెందిన చిన్నారులు వేషదారణలతో నడక నడక అద్భుతంగా రూపొందించి చిన్నారులు వేషాలు అందరిని అలరింపజేశాయి. ఈ సందర్భంగా పట్టణంలోని టోల్‌గేట్ నుంచి బస్టాండ్ వరకు భారీ ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘనలు చోటు కాకుండా కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరుకు, రైల్వేకోడూరుకు చెందిన వైసిపి నాయకులు, కోడూరు మస్తాన్, కరిముల్లా, రవూఫ్, తెలుగుదేశంపార్టీకి చెందిన హేమరాజ్, నవీన్, బిజెపికి చెందిన గడ్డం చెంగల్‌రాజు, వాకచర్ల సుబ్బారావు, వైసిపి నాయకులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆజాదికా అమృత్ మహోత్సవాలు..

ఓబులవారిపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాదికా అమృత్ మహోత్సవాలను రాజంపేట డివిజన్‌లోని అన్ని మండలాల్లో ఎంపీడీవోలను, పంచాయతీ సచివాలయాల అధికారులు, సిబ్బంది, పలువురు వైసీపీ నాయకులు శనివారం రాజంపేటలో నిర్వహించిన ఉత్సవాలకు వందల సంఖ్యలో తరలివెళ్లి ఉత్సవాల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి భారత్ మాతా ఔన్నత్యాన్ని, దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయారావు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిముందు జాతీయజెండా రెపరెపలాడాలి

మదనపల్లెక్రైం, ఆగస్టు 13 ప్రభాతవార్త :

స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళు పూర్తియిన సందర్భంగా ప్రతి ఇంటిముందు జాతీయ జెండాలను రెపరెపలాడించాలని టిడిపి పట్టణ అధ్యక్షులు జోలిపాలెం భవానిప్రసాద్ సూచించారు. ముందుగా శనివారం భవానిప్రసాద్ ఇంటిముందు జెండాను రెపరెపలాడించి వందన సమర్పణ చేశారు. టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మన ఇంట మన జెండా అన్న కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ జెండాను ఎగురవేయాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోదులను గుర్తించుకొని వారి మాటలను స్పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## పంట రక్షణ కోసం వెళ్లి పాము కాటుకు రైతు బలి

తంబళ్లపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్‌లో అప్పులు చేసి వేసిన వేరుశనగ పంటను అడవి పందుల బారి నుండి రక్షించు కోవడానికి వెళ్లి పాము కాటుకు ఓ రైతు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గుండ్లపల్లి పంచాయతీలో చోటు చేసుకుంది. పంచాయతీ లోని వేపలపల్లెకు చెందిన కొండామర్రి లక్ష్మీనారాయణ (62) ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు మూడు ఎకరాల వేరుశనగ పంటను సాగు చేశాడు. శుక్రవారం రాత్రి లక్ష్మీనారాయణ గ్రామానికి కిలోమీటరు దూరంలోని కొండామర్రి పొలాల్లో తమ పొలం వద్ద కాపలా కాస్తుండగా ఓ పాము లక్ష్మీనారాయణ రెండు కాళ్లపై విపరీతంగా కాటు చేసింది. అపస్మారక స్థితికి చేరుకున్న లక్ష్మీనారాయణ అక్కడికక్కడే కుప్పకూలారు. ఉదయం చుట్టుపక్కల పొలాల వద్ద కాపలా ఉన్న రైతులు గమనించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాన్ని గ్రామానికి చేర్చారు. భర్త మృతి చెందడంతో భార్య పాపులమ్మ, పిల్లలు తాము ఎలా బతకాలని రోదించడం ప్రతిఒక్కరిని కలచి వేసింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మౌలాలి, వీఆర్వో పూజారి వెంకటరమణ మృతదేహాన్ని సందర్శించారు. లక్ష్మీనారాయణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదు కోవాలని స్థానిక రైతులు, గ్రామస్తులు వీఆర్వోకు తెలిపారు.

## ఘర్ ఘర్ తిరంగా ప్రతి పౌరునికి ఆదర్శం

తంబళ్లపల్లె, ఆగస్టు 13 ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకుని 76న అడుగుపెడుతున్న శుభ సందర్భంలో ప్రభుత్వం చేపట్టిన ఘర్‌ఘర్ తిరంగా ప్రతి ఒక్కరికి ఆదర్శమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ కొనియాడారు. శని వారం మండల కేంద్రంలో మోడల్‌స్కూల్‌కు చెందిన వందలాది మంది విద్యార్థులు జాతీయ జెండా చేతపట్టి భారత్‌మాతాకీ జై, జైజవాన్, జై కిసాన్ నినాదాలతో మండల కేంద్రాన్ని మారుమ్రోగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం క్రాస్‌రోడ్డులో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సంద ర్భంగా ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులను స్మరించుకోవడం ప్రతిఒక్క భారతీయుడి బాధ్యతని తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల గానాలాపన సభికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో మోడల్‌స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం ఆశయ సాధనకు యువత భాగస్వామ్యం కావాలి

పులివెందుల రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు యువత భాగస్వామ్యం కావాలని రాయలసీమ పట్టభద్రుల వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవి పేర్కొన్నారు. 2023 మార్చిలో జరిగే రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలకు అభ్యర్థి రవి శనివారం ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌లను కలిశారు.కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధారెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, వైకాపా నాయకులు దంతులూరి కృష్ణ, గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగఫలమే..ఆజాదీకాఅమృత్

పెద్దమండ్యం ఆగస్టు 13 ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోధుల ప్రాణాలుత్యాగంచేసి అమరవీరులైన వారి త్యాగఫలమే ఆజాదీకాఅమృత మహోత్సవమని అధికారులు తహశీల్దార్ నిర్మలాదేవి ఎంపిడివో శ్రీధర్, ఎంఈవో మనోహర్ అన్నారు. శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామంలోని హైస్కూల్, మోడల్‌స్కూల్, ఎంపియూ పి,ఉర్దూపాఠశాలల విద్యార్థులు బస్టాండ్‌కూడలిలో మానవహారంగా ఏర్పడి జాతీయజెండా గీతాలాపన చేశారు.అమరవీరుల వేషధారణలో విద్యార్థులు చూడముచ్చటగా కనువిందుచేశారు. గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం వారికినివాళులు అర్పించారు. పురవీధుల గుండా తిరుగుతూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మండలఅధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి, మండలస్థాయి అధికారులు ఎంపిపి పూర్ణచంద్రిరా రమేష్, సర్పంచ్ బాషా, కోఆప్షన్‌ఖాదర్‌వల్లి, ఉపాద్యాయులు, విద్యార్థులు కళాశా ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదికా అమృత్ అమృత్ మహోత్సవాలు

ఓబులవారిపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, కోడూరు, పెనగలూరు, పుల్లంపేట, చిట్వేలి మండలాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారులు ఉత్సవాల్లో పాల్గొని గ్రామ పురవీధుల్లోనూ, రహదారుల్లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. వందమీటర్ల పొడవున్న జాతీయ జెండాను ఆవిష్కరించి భారతదేశ భరత మాత ముద్దుబిడ్డలుగా దేశభక్తిని చాటుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ఆజాదికా అమృత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ఓ వరం

### – న్యాయమూర్తి ఆసిఫా సుల్తానా

బి.కొత్తకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త



సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్ కక్షిదారుల పాలిట ఓ వరమని న్యాయమూర్తి ఆసిఫాసుల్తానా హితవు పలికారు. శనివారం స్థానిక మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని కక్షిదారులు చిన్నచిన్న సమస్యలతో పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోరాదని సూచించారు. ప్రతిఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగివుంటే నేర ప్రవృత్తికి దూరమయ్యే సూచనలు ఉన్నాయన్నారు. కోర్టు సిబ్బందితో పాటు కక్షిదారులు వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షరీఫ్, ఏజీపీ ప్రభాకర్‌రెడ్డి, ఏపీపీ రామకృష్ణ, అడ్వకేట్లు గఫార్, శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన రాజు హైస్కూల్

రాజంపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఆజాదిక అమృత్ దినోత్సవ్ వేడుకల్లో శనివారం రాజు హైస్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని అన్నమయ్య జిల్లా డిఇఒ రాఘవరెడ్డి ప్రారంభించారు. మొదట ఎన్‌సిసి విద్యార్థులకు డిఇఒ చేతులమీదుగా మజ్జిగ ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘురామరాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యంరాజు, గురు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

**శ్రీచైతన్య, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...**

ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో విద్యార్థుల కోసం ఆర్‌ఎస్ రోడ్డులోని శ్రీచైతన్య విద్యా సంస్థలు, రాజంపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ రీజనల్ ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, సీనియర్ లయన్స్‌క్లబ్ సభ్యుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాసం వేడుకలు

**రామాపురం, ఆగస్టు 13ప్రభాతవార్త:**

మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మూడవ శనివారం ఆంజనేయస్వామి ఆలయాల్లో మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయాలు చేరుకొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సుద్దమల్ల గ్రామం ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో వెలసిన శ్రీ అభయహస్త ఆంజనేయస్వామి గుడిలో శ్రావణ మాసంలో మూడవ శనివారం పూజలు, అభిషేకాలు ఎస్. శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగినవి. ఈ కార్యక్రమంలో గణేష్‌రెడ్డి, ఎపివో సురేంద్రనాథరెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, ఎంఎల్. వెంకట్రామిరెడ్డి, చెన్నారెడ్డి, ఉపాధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమైక్యతకే ఆలయాల నిర్మాణం

**గాలివీడు, ఆగస్టు 13ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమైక్యంగా సంఘీభావంగా కలసి మెలసి ఉండేందుకే ఆలయాల నిర్మాణం అని టిటిడి మాజీ పాలక మండలి సభ్యుడు ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. శనివారం తూముకుంట గ్రామం బలిజపల్లెలో శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసాద్ బాబు హాజరై మూలవిరాట్ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన దిగువ మూలలోని పెద్ద గొడుగు స్వామిని దర్శించారు. ప్రసాద్‌బాబును గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సర్పంచ్ రవికుమార్ నాయుడు, మాజీ సర్పంచ్‌లు భద్రప్ప, చిన్నపరెడ్డి, స్థానిక నాయకులు వెంకటాద్రి, కదిరినాయుడు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అమృత మహోత్సవం

**రామాపురం, ఆగస్టు 13ప్రభాతవార్త:**

మండలంలోనిసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మూడో రోజు శనివారం రామాపురం మండలం ఉపాధి సిబ్బంది, గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు అజాదిక అమృత మహోత్సవంలో భాగంగా మూడవ రోజు రామాపురం మండలం గురుకుల పాఠశాలలో దేశభక్తి గేయాలు, స్వతంత్ర సమర యోధుల పాటలతో పాటు పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రామకృష్ణుడు, ఏపివో సురేంద్ర నాథ్‌రెడ్డి, ఈసి శ్రీకాంత్‌రెడ్డి, టిఏలు, ఎఫ్ఏలు, ఆ పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో ర్యాలీ

**పుల్లంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త**



పుల్లంపేట మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగ ర్యాలీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. పుల్లంపేటలోని పుర ప్రముఖులు, విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాను చేత బూని భారత మాతేకే జై అని నినదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్‌నాయుడు, సాయి లోకేష్‌లు మాట్లాడుతూ ఆజాదిక అమృ తోత్సవంలో భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు ప్రతి ఇంటిపైన 13వ తేది నుండి జాతీయ జెండాలు ఎగురవేయాలని, అలాగే స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించు కొంటూ భావితరాలకు వారి స్ఫూర్తిని తెలపాలనే ఉద్దేశ్యంతో ఈ తిరంగ ర్యాలీలు దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు సుబ్బయ్య, పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, ఎంపిటిసి సారధి, ఇంకా పలువురు నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, పట్టణ పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆజాద్ క అమృత మహోత్సవ వేడుకలు

**సంబేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవ్తా :**



భారతీయ పౌరుల్లో ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి జాతీయ భావం పెంపొందాలని రాయచోటి రూరల్ సిఐ లింగప్ప లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ మొహమ్మద్ పేర్కొన్నారు .శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సంబే పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఆజాది కా అమృత్ మహోత్సవ వేడుకలలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా రూరల్ సీఐ లింగప్ప మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులైన విద్యార్థినీ విద్యార్థులు అందరూ దేశానికి ఏమి చేశామని ఆలోచించి దేశ అభివృద్ధిలో పాలు పంచుకుని మంచి పౌరులుగా ఎదగాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం కృషి చేసిన నాయకుల సేవ గురించి విద్యార్థులకు వివరించారు .ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అన్నారు . భారతదేశ 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆగస్టు 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మనం ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశభక్తితో పాటు స్వాతంత్ర పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన దేశం మరింత అభివృద్ధి సాధించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ చైర్మన్ కె శ్రీనివాసరాజు , ప్రధానోపాధ్యాయుడు మదితాటి నరసింహారెడ్డి, ఎస్ఐ ఎస్ఎండీ షరీఫ్, రాయచోటి టౌన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ శివారెడ్డి ,లయన్ హరీష్ చంద్ర కోశాధికారి షేక్ ఇందాద్ అహమ్మద్, రత్నం ఆచారి, జంగం రెడ్డి,నారాయణరెడ్డి , నాగార్జున ఆచారి, విజయ్ కుమార్, ఆర్కే కిషోర్, రాజశేఖర్ రెడ్డి, చలపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో అన్నదానం మిన్న

**– సుగవాసి ప్రసాద్‌బాబు**

**రాయచోటి, ఆగస్టు 13ప్రభాతవార్త:**



అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. శనివారం శ్రావణమాసం 3వ శనివారం పురస్కరించుకొని రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గంలో గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు తెలుగుదేశం నాయకుడు మన్నేరు రామాంజనేయులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణ మాసంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ( ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్‌రెడ్డి, ఎస్‌పి రాయుడు, సుగవాసి శ్యామ్, బడిశెట్టి రవికుమార్, ప్రవీణ్‌రాజు, కటారు శివ, మన్నేరు రాజా, మన్నేరు శేఖర్, కొట్టే శేఖర్, హెల్మెట్ నిసార్, కేసీ ప్రసాద్, సి.వి. ప్రసాద్, ఏనుగుల విశ్వనాథ్, పసుపులేటి నాగేంద్ర, మన్నూరు రాజశేఖర్, ప్రశాంత్, సహదేవా తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**



మండలంలోని హస్తవరం చెర్లోపల్లెకు చెందిన నాగరాజ ఆచారి శనివారం రైలుకింద పడి మృతిచెందాడు. ఇటీవలే కువైట్ నుంచి వచ్చిన నాగరాజ ఆచారి వివిధ సమస్యలతో ఒత్తిడికి లోనై రైలుకింద పడి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని రేణిగుంట ఆర్‌పిఎఫ్ పోలీసులు రాజంపేట మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కానిస్టేబుల్ నాగేంద్రకు సాహస పురస్కారం

**చక్రాయపేట, ఆగస్టు 13ప్రభాతవార్త:**



ఆర్కే వ్యాలీ పోలీసుస్టేషన్ పరిధిలోని పాపాఘ్ని నది వెంతనపై అద్దాల మర్రి గ్రామానికి చెందిన 12 మంది గ్రామస్తులను కాపాడిన స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ బి. నాగేంద్ర (ఎపిపిసి: 2232)కు వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అమరావతి వారు సాహస పురస్కారాన్ని ప్రకటించారు. ఈ పురస్కారాన్ని ఆగస్టు 15వ తేదీ అందజేయనున్నట్లు వివిటి నిర్వాహకులు తెలిపారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవంపై ర్యాలీ

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జగన్మోహిని మాట్లా డుతూ భారతదేశపు గుర్తు త్రివర్ణ పతాకం గురించి విద్యార్థులకు వివరించారు. దేశభక్తి గేయాలు, స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌కేపి కళాశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్

**బద్వేలు, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ జూనియర్ కళాశాలలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, రంగ వల్లుల మహోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బసవయ్య మాట్లాడుతూ ఈ నెల 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడం అభినందనీయం అన్నారు. మహనీయుల త్యాగాలను మరువకుండా యేటా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఈవిద్యార్థులు, అధ్యాపకులతో కలిసి జయప్రదం చేయాలని కోరుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు సుబ్బారావు, పీడి ఓబుల్ రెడ్డి, కెమిస్ట్రీ అధ్యాపకులు శ్రీనివాసులు, కామర్స్ అధ్యాపకులు కృష్ణ పాల్గొన్నారు.

## ఫలప్రదమైన జాతీయ లోక్ అదాలత్

**బద్వేలు లీగల్, ఆగస్టు 13 ప్రభాతవార్త**



దేశ వ్యాప్తంగా సత్వర న్యాయ పరిష్కారానికై చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థాన ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు శనివారం కడప జిల్లా బద్వేలు న్యాయ స్థాన పరిధిలో జాతీయ లోక్ అదాలత్ మండల న్యాయ సేవాధికార సంస్థ, బద్వేలు వారి తరుపున జయప్రదంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాజీ పడదగ్గ 57 సివిల్ వ్యాజ్యములు, 182 క్రిమినల్ వ్యాజ్యములు జయప్రదంగా పరిష్కరించబడినవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కక్షిదారులు సాధ్యమైనంత వరకూ బేద భావములు వీడి వ్యాజ్యముల సత్వర పరిష్కారానికై మార్గము సుగమం చేయాలని, ఇందుకు ప్రతి ఒక్క కక్షిదారు, న్యాయవాదులు, మేధావులు, పోలీసు అధికారులు తమ వంతు పాటుపడా లన్నారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రముఖ న్యాయవాదులు, బద్వేలు న్యాయ స్థాన పరిధిలోని వివిధ స్థాయిల పోలీసు అధికారులు, న్యాయవాద గుమస్తాలు, కక్షిదారులు, బెంచ్ మెంబర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

**దువ్వూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త**



స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా కేంద్ర, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, ప్రతి ఇంటి పైనా శనివారం జాతీయ జెండా రెపరెప లాడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి జాతీయ జెండా అందజేయడంతో ప్రతి గ్రామంలోనూ మువ్వన్నెల జెండా రెప రెపలాడడంతో జాతీయ సమైక్యతను ప్రజలు చాటి చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద శనివారం ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. హైస్కూళ్లలో కూడా జెండా ఎగురవేశారు. ప్రభుత్వం ప్రతి పింఛనుదారునికి జెండా అందించడంతో వారు కూడా జెండా ఎగురవేశారు. దువ్వూరులోని ప్రతి గ్రామ పంచాయతీలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

## ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం

**ఎం.డి.జాని ఆషా రాష్ట్ర అధ్యక్షులు**

**రాయచోటి రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :**



రాయచోటి ఎ.పి.యన్.జి.ఓస్ అసోసియేషన్ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పి.రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.జాని పాషా,ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నూతన వ్యవస్థ సృష్టించి శాశ్వత ఉద్యోగాలు కల్పించి సచివాలయ ఉద్యోగులకు చేసిన మేలు మరువలేనిదని,జీవితాంతం ముఖ్యమంత్రికు రాష్ట్ర ప్రభుత్వానికి ఋణపడి ఉంటామని తెలిపారు. అలాగే,ఫెడరేషన్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమం మరియు న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తుందని,ఉద్యోగులందరూ ఫెడరేషన్ బలోపేతం చేయాలని కోరారు. స్థానిక ఉద్యోగ నాయకులు వివిధ సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు ద్రుష్టి కి తీసుకొని వెళ్ళి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.జాని పాషా సెల్యూట్ సి.యం సర్ ప్లకార్డులు ఆవిష్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఏపిఎన్జీవోస్ రాయచోటి అధ్యక్షుడు యమ్ వేణుగోపాల్ రెడ్డి ,కార్యదర్శి డి.వెంకటేశ్వర్ రెడ్డి, ఫెడరేషన్ ప్రాంతీయ కమిటీల సమన్వయకర్త బి.పుల్లారావు, ఎం.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పి.రామ్మోహన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.మొహమ్మద్ అలి,దయానంద రెడ్డి,ఫవాజ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగాలే మనకు స్ఫూర్తి

**– డాక్టర్ ఎస్ఎఫ్ బాషా**

**వేంపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య సంగ్రామంలో సమరయోధుల త్యాగాలే మనకు స్ఫూర్తి అని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు చైతన్యవంతులై దేశాభివృద్ధికి పాటుపడాలని మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. వేంపల్లెలో లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ఆవరణలో శనివారం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు దేశనాయకుల వేషధారణలతో అలరించారు. నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి భారత్‌మాతాకీ జై.. అంటూ నినాదాలు చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజరు డాక్టర్ అన్వరుల్ హక్, డాక్టర్ షాహీన, ప్రిన్సిపల్ ముబీనా, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటుతున్న సుబ్బయ్య

**పెండ్లిమర్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



పెండ్లిమర్రి మండలం లోని కొత్తసంగటి పల్లె గ్రామానికి చెందిన సుబ్బయ్య దేశభక్తిని చాటుకుంటున్నారు. ఆయన గ్రామంలో ప్రతి వీధిలో జెండా పట్టుకొని తిరు గుతూ మువ్వన్నెల జెండా గొప్పదనాన్ని వివరిస్తున్నాడు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి జాతీయ గొప్ప జెండా ప్రతి ఇంటిపై ఎగురవేయాలని సూచిస్తున్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరికి జాతీయ జెండాలు అందజేసి తన దేశభక్తిని చాటుకుంటున్నాడు. ఈయన దేశభక్తిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త**



క్షణికావేశంలో తొందరపడకుండా రాజీ మాత్రమే రాజ మార్గమని లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జీ డా.శారద పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె సివిల్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. 213 కేసులు పరిష్కారం కావడంతో పాటు మొండి బకాయిలు రూ.72,800 నగదు వసూలు అయినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. కక్షిదారులు లోక్‌అదాలత్‌లో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. భూ తగాదాలు, చిన్న చిన్న సమస్యలు గ్రామంలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. పోలీసు స్టేషన్లకు, కోర్టుల వరకు వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పీపీ సుహాసిని, న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి, చెన్న కృష్ణయ్య, రెడ్డన్న, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

**– పూజల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**



దువ్వూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త: స్థానిక పుల్లారెడ్డిపేటలో నూతనంగా నిర్మించిన శ్రీ మహా గణపతి, శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. ఈనెల 8వ తేదీ నుంచి వారం రోజుల పాటు జరిగిన విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో పూజలు, అభిషే కాలు, హోమాలు, మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా యంత్ర, విగ్రహ, ప్రతిష్ట, జ్వాలా దర్శన, పూజా హోమం, శ్రీసీతారామ కళ్యాణోత్సవం, అమ్మవారికి ప్రథమ సార, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు పూజలు నిర్వహించారు. వీరికి డీసీసీబీ మాజీ చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి శ్రీసీతారామ లక్ష్మణుల స్వాముల మెమెంటోలు అందజేశారు.

## గుండె పోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

**దువ్వూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన పి.అమానుల్లా ఏఆర్ కానిస్టేబుల్ శనివారం గుండెపోటుతో విజయవాడలో మరణించడంతో దువ్వూరులో విషాధచాయలు అలుముకున్నాయి. 1998 బ్యాచ్‌కు చెందిన అమానుల్లా 11వ బెటాలియన్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ కడప జిల్లా ఎమ్మెల్సీ రామచంద్రయ్య తమ్ముడు శశికుమార్‌కు గన్‌మెన్‌గా ఉన్నారు. ఇతను శనివారం విజయవాడలోని ఖాజా దగ్గర ఉన్న అపార్ట్‌మెంట్‌లో కూర్చొని ఉండగా కింద పడడంతో వెంటనే అక్కడి సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. అమానుల్లా(46) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇతను దువ్వూరు గ్రామ ముస్లిం మత పెద్ద సాబర్‌హుసేన్ కావడంతో దువ్వూరులో విషాధచాయలు అలుముకున్నాయి. ఇతని మృత దేహం గ్రామానికి ఆదివారం చేరుకుంటుందని భావిస్తున్నారు.

## అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ ప్రవేశాలకు ఆహ్వానం

**బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని డా॥ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం జూనియర్ కళాశాల నందు ఇంటర్ మొదటి ఏడాది ఇంగ్లీష్ మీడియం నందు ఎంపీసీ, బైపీసీ అడ్మిషన్ల కొరకు 2022 విద్యా సంవత్సరం మార్చిలోను, సప్లిమెంటరీలోను 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని డా॥ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ చిట్టి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత గ్రూపులలో చేరుటకు ఆసక్తి గల విద్యార్థులు ఒరిజనల్ టి.సి, స్టడీ, కుల ధృవీకరణ పత్రం, విద్యార్థితో పాటు తల్లీ, తండ్రికి సంబంధించిన ఆధార్ జిరాక్స్‌లను, తల్లిబ్యాంకు అకౌంట్ జిరాక్స్, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్థివి 4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని జాయిన్ కావడానికి సోమవారం ఉదయం డా॥ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం నందు సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రెగ్యులర్ 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు గానీ, సప్లిమెంటరీ నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు గానీ అర్హులని వారు తెలిపారు.

## పులివెందుల పాత్రికేయుల ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

**– ర్యాలీని ప్రారంభించిన ఆర్డీవో వెంకటేశులు**

**పులివెందుల రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :**



పులివెందుల పాత్రికేయుల ఆధ్వర్యంలో శనివారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పులివెందుల ఆర్డీవో వెంకటేశులు ఈ ర్యాలీని ప్రారంభించారు. పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గోటూరు చిన్నప్ప, అర్బన్ సీఐ రాజు, బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనరు దాసరి భానుప్రకాష్, సేవా సంస్థల చైర్మన్ రాజు, అంధుల ఆశ్రమ నిర్వాహకుడు రామ్మోహన్, ఉపాధ్యాయ సంఘం నాయకుడు అంగడి నాగేంద్ర తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని పోలీసుస్టేషన్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పాత గంగిరెడ్డి హాస్పిటల్ మీదుగా పూలంగళ్ల వరకు చేరుకుంది. పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు, నాయకులు, అధికారులు కలిసి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు.కార్యక్రమంలో విద్యాధరి, నలంద, నివేదిత పాఠశాలల విద్యార్థులు, సీనియర్ పాత్రికేయులు కృష్ణయ్య, అల్లం రంగనాయకులు, ఏఎస్పై చంద్రశేఖర్, సీడీఎస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

**పులివెందుల రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :**



వేముల మండలంలోని ఎం. తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం ప్రాజెక్టు పరిధిలోని ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. యూసీఐఎల్ ప్రాజెక్టు, కొత్త కాలనీ, తుమ్మలపల్లె, మబ్బుచింతలపల్లె, వేల్పుల గ్రామాల్లోని పురవీధులలో ఎస్ఎంఎస్ కంపెనీ చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌదాగర్ ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల కృషిని, ఆజాది కా అమృత్ మహోత్సవ్ ఆవశ్యకతను వివరించారు.కార్యక్రమంలో మైనింగ్ అధికారి చౌదరి, అడ్మిన్‌ఆఫీసర్ లాల్ అహమ్మద్, ఫైనాన్స్ జీఎం గోవిందరావు, ప్రజలు, కార్మికులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్‌కు ఘన సన్మానం

**బద్వేలు అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



సీనియర్ న్యాయవాది పి.వి. ఎన్.ప్రసాద్ న్యాయవాద వృత్తిలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు అనేక రకాలుగా ఆయన అందించిన సేవలు అభినందనీయం అని వాసవీ అపార్ట్‌మెంట్ సెక్రటరి తుమ్మలపెంట సురేష్ బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, పత్తి మురళి, దొంతంశెట్టి కిషోర్, చాటకొండు వెంకట సుబ్బయ్య, చింతకుంట కృష్ణమూర్తి, తులసి రాజన్నతో పాటు పలువురు అపార్ట్‌మెంట్ సభ్యులు అన్నారు. పి.వి.ఎన్.ప్రసాద్ న్యాయవాద వృత్తిలో 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం వాసవీ అపార్ట్‌మెంట్‌లో ఉన్నటువంటి 25 కుటుంబాల సభ్యులందరూ భారీ సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేసి అడ్వకేట్ పి.వి.ఎన్.ప్రసాద్, సతీమణి రమాదేవిలను శాలువా, పూల మాలలతో సత్కరించి, కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ మహిళలు తుమ్మలపెంట జయప్రదా దేవి, పత్తి హేమలత, ఒలేటి పద్మలత, చింతకుంట ధనలక్ష్మీ, ముచ్చర్ల సుజాత, కృష్ణమూర్తితో పాటు పలువురు అపార్ట్‌మెట్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జరగబోవు ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేయాలి

**బద్వేలు అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



నేడు ఆదివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారిశాల యందు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు పాల్గొని జయప్రదం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయ్ చింతకుంట కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేయబోవు చింతకుంట ధనలక్ష్మీ మాట్లాడుతూ తన పై నమ్మకంతో, విశ్వాసంతో తనను బద్వేలు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా నియమించడం తనకు ఎంతో సంతోషకరం అన్నారు. నేడు జరగబోవు ప్రమాణ స్వీకారోత్సవానికి పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలతో పాటు పలువురు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పలువురికి పిలుపునిచ్చారు. ప్రమాణ స్వీకారం ఉదయం 9-30 గంటలకు జరుగుతుందని, అనంతరం 12 గంటలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ

**బద్వేలు అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



బ్రిటీష్ వారి కబంధ హస్తాల నుండి స్వాతంత్ర్య పోరాటాలతో సాధించుకున్న 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిందని, అందులో భాగంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవానికి యావత్ భారతావణికి పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగా చైతన్య డిగ్రీ కళాశల విద్యార్థినీ, విద్యార్థులు శనివారం ఆనందోత్సాహాలతో కళాశల నుండి ర్యాలీగా బయల్దేరి పట్టణ పుర వీధులలో గాంధీజీ కాంస్య విగ్రహానికి, భారత మాతా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థిని విభాగం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృంధం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## అన్నదానం పుణ్య కార్యక్రమం

**గాలివీడు, ఆగస్టు 13ప్రభాతవార్త:**



దానముల అన్నింటి కంటే అన్నదానం ఎంతో పుణ్యకార్యక్రమని సర్పంచ్ దీప్తి, ఎంపిటిసి శ్రీనివాసులు పేర్కొన్నారు. గోరాం చెరువు గ్రామం కుమ్మరపల్లె సమీపంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం మూడవ శనివారంను పురస్కరించుకొని శ్రావణ మాస ఉత్సవాలు శనివారం నిర్వహించారు. పూజారి వెంకటస్వామి ఆధ్వర్యంలో వేకుజాము నుంచే ఆంజనేయస్వామి మూలవిరాట్ మూర్తికి పలు అభిషేకాలు నిర్వహించారు. గాలివీడు మండల తోగట వీరక్షత్రియ సంఘం అధ్యక్షులు, చెంద్రాయుడు, సెక్రటరీ వెంకటేష్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి, వెంకటాద్రి, బయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు మాంసం దుకాణాలు నిర్వహించరాదు

**కమలాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త**

ఈనెల 15వ తేదీ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపురం పట్టణంలో మాంసం దుకాణాలు నిర్వమించరాదని నగర పంచాయతీ కమిషనర్ రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం చికెన్, మటన్ దుకాణాలు నిర్వహిస్తే రూ.5వేలు జరిమానా విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.







